క్లుప్తంగా

స్వామివారి సన్నిధిలో జేసీ నిశాంతి



అంతర్వేది ఆలయంలో స్వామి చిత్రపటం అందుకుంటున్న జిల్లా జేసీ నిశాంతి

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం జిల్లా జేసీ టి.నిశాంతి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద జేసీకి అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు పలికారు. స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎంకేటీ ఎన్వీ ప్రసాద్, జేసీకి అందజేశారు.

చవితి ఉత్సవాలకు శ్రీకారం



అంబాజీపేటలో చవితి పందిరిరాట వేస్తున్న నిర్వాహకులు

అంబాజీపేట: భక్తుల నుంచి తొలి పూజలు అందుకునేందుకు ఈ నెల 27న ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంకటేశ్వర స్వామి వారి ఆలయ సమీపాన ఉన్న బాల గణపతి నిర్వాహకుల ఆధ్వర్యంలో పందిరి రాట ముహూర్తం చేశారు. తొలుత గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి చవితి ఉత్సవాలకు సంబంధించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అరిగెల శివకల్యాణ్, కొర్లపాటి బాబి, పళ్ల రాజు, పళ్ల భాను, సత్యకుమార్, వీరా వీరబాబు, వంగా సతీష్, పిల్లా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

అయినవిల్లి: మండలంలోని ఎస్ఎన్వీఆర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు బాలల హక్కులపై బుధవారం ప్రముఖ అడ్వకేట్ జి.శ్రీపావని అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కె.స్వర్ణలత అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అడ్వకేటు శ్రీపావని మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుత చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయన్నారు. బాలికలను ఈవ్‌టీజింగ్ చేయడం, వెకిలి చేష్టలు చేయడం వంటివి చట్టరీత్యా నేరమన్నారు. విద్యపై శ్రద్ధ కనబరిచి ఉన్నత స్థితికి ఎదగాలని ఆమె కోరారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

మామిడికుదురు: సొసైటీల ద్వారా రైతులకు సేవలందించి వాటిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముత్యాలపాలెం, ఈదరాడ సొసైటీల చైర్పర్సన్లు సాగి వెంకట నరసింహరాజు, బొలిశెట్టి జగదీష్ కుమార్ తెలిపారు. బుధవారం రెండు సొసైటీలకు చెందిన పర్సన్ ఇంచార్జ్ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ముత్యాలపాలెం సొసైటీ చైర్పర్సన్‌గా సాగి వెంకట నరసింహరాజు, పర్సన్లుగా మరో ఇద్దరు, ఈదరాడ సొసైటీ చైర్పర్సన్‌గా బొలిశెట్టి జగదీష్‌కుమార్, పర్సన్లుగా మరో ఇద్దరు బాధ్యతలు స్వీకరించారు.

సఖినేటిపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పీఏసీఎస్‌లకు త్రీమెన్ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశాయి. అప్పనరామునిలంకలో పీఏసీఎస్ అధ్యక్షుడిగా రావూరి సూర్యనారాయణ, సఖినేటిపల్లిలో సొసైటీ అధ్యక్షుడిగా గునిశెట్టి వెర్రిబాబు, అంతర్వేదిలో సొసైటీ అధ్యక్షుడిగా రావూరి నాగు ప్రమాణ స్వీకారం చేశారు.

పి.గన్నవరం: మండలంలోని ఊడిమూడి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్పర్సన్‌గా పెనుమర్తి వెంకట రత్నంనాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

అంబాజీపేట: సొసైటీ త్రిసభ్య కమిటీల చైర్మన్లు, సభ్యులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గంగలకుర్రు సొసైటీ చైర్మన్‌గా అల్లాడ సూర్యనారాయణమూర్తి, పుల్లేటికుర్రు సొసైటీ చైర్మన్‌గా దొమ్మేటి సురేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.

తాళ్లమ్మకు గాజుల అలంకరణ



తాళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

కొత్తపేట: స్థానిక కమ్మిరెడ్డిపాలెం గ్రామ దేవత తాళ్లమ్మ అమ్మవారిని బుధవారం గాజులతో అలంకరించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మిద్దే సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆసాదు పిల్లి వెంకటనాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొత్తం అమ్మవారి విగ్రహానికి గాజులు అలంకరించారు. కమ్మిరెడ్డిపాలెం పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి మంతెన సత్యసాయి, ఉపాధ్యక్షుడు కొత్తమాసు రాము, కోశాధికారి పట్టపు వీవీ సత్యనారాయణ, సభ్యుడు ఏడిద సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు మృగ్యం

- మినరల్స్ కూడా ఫిల్టరే..
- ప్రైవేటు ప్లాంట్లకూ ఆర్‌డబ్ల్యూఎస్ నీరు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం

మలికిపురం: మినరల్ వాటర్ అందిస్తున్నామంటూ చక్కని ప్రచారంతో అమ్మకాలు సాగిస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు అసలు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండానే తాగునీటి అమ్మకాలు సాగిస్తున్నారు. తద్వారా అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతుంది. కనీస నిబంధనలు పాటించకుండా ప్లాంట్లను ఏర్పాటు చేసేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలో నిబంధనల మేరకే బోర్లు వేసి భూమి నుంచి నీటిని తీసి వినియోగించాల్సి ఉంది. అవేమీ ఇక్కడ అమలు కావడం లేదు. రాజోలు నియోజకవర్గంలో సుమారు 40 ప్రైవేటు, సుజలధార, ఓఎన్జీసీ సమకూర్చిన వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. సుజల, ఓఎన్జీసీ ఇచ్చిన ప్లాంట్లు మూలనపడ్డాయి. ఇక మిగిలిన వాటిలో ఒకటి అరతప్ప మిగిలిన ప్లాంట్లన్నీ నాణ్యతా ప్రమాణాలు ఏ మాత్రం పాటించడం లేదు. వీటి ఏర్పాటుకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉండగా అటువంటి



నియోజకవర్గంలోని ఓ వాటర్ ఫిల్టర్ ప్లాంట్

అనుమతులు లేకుండానే పలు ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అనుమతి ఇచ్చిన ప్లాంట్‌లు సైతం ల్యాబ్ పరీక్షలు నిర్వహించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రముఖ కంపెనీలకు చెందిన మినరల్ వాటర్ లీటరు ఒక్కింటికీ రూ.20కి అమ్ముతున్నాయి. ఇలా ఐదారు కంపెనీల వాటర్ బాటిళ్లు కూడా మినరల్ వాటర్ అంటూ మార్కెట్‌లో జోరుగా విక్రయాలు సాగిస్తున్నాయి. అవి కూడా నకిలీ బాటిల్ అని కూడా అంటున్నారు. ఇక రాజోలు దీవిలో ఏర్పాటు చేసిన పలు వాటర్ ప్లాంట్‌ల ద్వారా విక్రయిస్తున్న తాగునీరు లీటరు అర్ధ రూపాయికే ఇచ్చేస్తున్నారు. పైగా ఆ నీరంతా ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాపుల నుంచే మళ్లిస్తున్నారు. ప్రైవేటు వాటర్‌ప్లాంట్లు ప్రత్యేక బోర్లను అధికారులు పర్యవేక్షణలో వేయాల్సి ఉంది. అలా బోర్లు వేసిన చోట్ల భారీ ఎత్తున వర్షం నీరు ఇంకుడుగుంతను కూడా నిబంధనల మేరకు వేయాలి. కానీ అలా వేసిన ధాఖలాలు లేవు.

ఫిల్టర్‌తో మినరల్స్ మిస్

రాజోలు దీవిలో ఏర్పాటు చేసిన పలు వాటర్ ప్లాంట్లు తాగునీటిలోని మినరల్స్‌ను కూడా ఫిల్టర్ చేసేస్తున్నారు. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు, నాసిరకం ప్లాంట్ల వల్ల ఇలా జరుగుతుందని అంటున్నారు. సాధారణంగా భూమి నుంచి లభించిన నీటిలోనే బ్యాక్టీరియాతో పాటు పలు రకాల మినరల్స్ ఉంటాయి. వాటిలోని బ్యాక్టీరియాను మాత్రమే తొలగించి మినరల్ వాటర్‌ను అందించాలి. కానీ ఏమీ చేతకాని పలు వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మినరల్స్‌నే ఫిల్టర్ చేసేసి వాటర్‌ను సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అధికారులు చర్యలు తీసుకోవాలి



గ్రామాలలో తాగునీటి ఫిల్టర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా ఇష్టానుసారం ఏర్పాటవుతున్నాయి. అధికారుల అనుమతి, పర్యవేక్షణ ఎలా ఉందనే అనుమానాలు కూడా ప్రజలలో అనేకం ఉన్నాయి. విధిగా తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– మాలే శ్రీనివాస్ నగేష్, వినియోగదారుల సంఘం నాయకుడు, టేకిశెట్టిపాలెం

నెలకు రూ.కోటి అమ్మకాలు

రాజోలు దీవిలో వివిధ బ్రాండ్ల ద్వారా సాగుతున్న వాటర్ అమ్మకాలు సుమారు రూ.కోటి ఉంటాయని అంచనా. వీటిలో ప్రముఖ బ్రాండ్ల బాటిళ్లతో పాటు స్థానికంగా ఏర్పాటు చేసిన తాగునీటి టిన్నులు ఉన్నాయి. వీటిలో 70 శాతం నాణ్యత లేవని నిపుణులు అంటున్నారు.

మోసం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు

- కోఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు
- పలు గ్రామాల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ

రాజోలు: అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. కడలి గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు వాసంశెట్టి బుల్లియ్య, సర్పంచ్ కడలి చొప్పల గుణనాథ్‌ల ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కోనసీమ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఈద సంధ్య పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేయలేక చేతులెత్తేశారన్నారు. అర్హులైన నిరుపేదలను సైతం సంక్షేమ పథకాలు అందకుండా కోతలు విధిస్తున్నారన్నారు. కూటమి పాలనలో సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం అయ్యిందన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో బాబు చేస్తున్న మోసాలను ఇంటింటా తిరిగి వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు కంచర్ల శేఖర్, తెన్నేటి కిషోర్, గుబ్బల మనోహర్, కొల్లాబత్తుల సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సైనికుల్లా పనిచేయాలి

సఖినేటిపల్లి: చంద్రబాబు మోసపూరిత ప్రభుత్వాన్ని సాగనంపేందుకు పార్టీ కేడర్ సైనికుల్లా పనిచేయాలని రాజోలు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. బుధవారం అంతర్వేదిపాలెం, అప్పనరామునిలంక, టేకిశెట్టిపాలెం గ్రామాల్లో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మట్టపర్తి నాగేంద్రతో కలసి గొల్లపల్లి బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయా



గుడిమూలలో ఇంటింటికీ వంచన గ్రామ సభలో పాల్గొన్న గొల్లపల్లి, నాగేంద్ర



బిళ్లకుర్రులో క్యూఆర్ కోడ్లను ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గ్రామాల్లో పార్టీ జెండాలను గొల్లపల్లి ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ అధ్యతన ఈ మేరకు జరిగిన గ్రామ స్థాయి సమావేశాలలో గొల్లపల్లి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ సీఎం జగన్ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే, మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు అదే ఒరవడిలో పేదల సంక్షేమ పథకాలలో కోత కోయడానికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రుద్రరాజు చినరాజా, పాటి శివకుమార్, ఈద రవిరెడ్డి, దివ్వి చిట్టిబాబు, తోటి జాన్ బాబు, కటకంశెట్టి ఆదిత్య, సర్పంచ్‌లు నల్లి లీలావతి, ఇందుకూరి సుబ్బరాజు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

కొత్తపేట: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి విమర్శించారు. 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' కార్యక్రమాల్లో భాగంగా బుధవారం బిళ్లకుర్రులో సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు స్వగృహం వద్ద, మోడేకుర్రులో కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు



పినపళ్లలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కాకర సర్వేశ్వరరావు, మామిడిశెట్టి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో డేవిడ్‌రాజు, గంగాధరరావు, రమాదేవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను వంచిస్తూ, ప్రతిపక్షంపై కక్షపూరిత కార్యక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వారి సెల్‌తో క్యూఆర్ కోడ్ ద్వారా సీఎం చంద్రబాబు మోసాలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, మండల సేవాదళ్ అధ్యక్షుడు గూడపాటి ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు బొక్కా నాగరాణి, పార్టీ బీసీ, ఎస్సీ విభాగాల సభ్యులు బొక్కా లోకేష్, మాగాపు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కారు

ఆలమూరు: మోసపూరిత వాగ్దానాలతో కూటమి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని జొన్నాడ, పినపళ్ల గ్రామాల్లో బుధవారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ హామీల అమలుపై వైఎస్సార్ సీపీ ప్రశ్నిస్తుంటే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. కూటమి ఇచ్చిన హామీలను ఏ విధంగా నిర్వీర్యం చేస్తుందన్న విషయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జొన్నాడ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాడి శ్రీనివాసరెడ్డి, పినపళ్ల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చామకూరి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. పార్టీ నేతలు యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు, తాడి మెహెర్ ఆదిత్య రెడ్డి, గుణ్ణం రాంబాబు, నాంద్ర నాగమోహన్‌రెడ్డి, పాలింగి ఉమాదేవి, పిల్లి ధనరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం

పనిచేస్తున్న పాఠశాలలో రూ.5.4 లక్షలతో కళావేదిక నిర్మాణం

కొత్తపేట: ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు.. మరో 5 మాసాల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. చివరగా తాను పనిచేస్తున్న పాఠశాలకు ఏదో ఒక కార్యక్రమం చేయాలనుకున్నారు. కుటుంబ సభ్యులతోను, సహచర ఉపాధ్యాయులతోనూ సంప్రదించారు. పాఠశాలకు అవసరమైన కళావేదిక నిర్మించాలని నిర్ణయించారు. రూ.5.40 లక్షలతో నిర్మించారు. కొత్తపేటకు చెందిన సుతాపల్లి నాగ ఉమా కొప్పులింగేశ్వరరావు మండలంలోని మోడేకుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా, ఏటా వివిధ సందర్భాల్లో ఆర్యవైశ్య సంఘాల ద్వారా వృద్ధులు, దివ్యాంగులకు సేవ, ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తారు. ఆయన వచ్చే ఏడాది జనవరిలో అదే పాఠశాలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. చివరగా పనిచేసిన ఆ పాఠశాలలో తమ కుటుంబం గుర్తుగా రూ 5.40 లక్షలతో కళావేదిక నిర్మించారు. దానికి 'సుతాపల్లి వారి లక్ష్మీ కొప్పులింగేశ్వర కళావేదిక' అని పేరు పెట్టారు. బుధవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను అతిథులుగా ఆహ్వానించి, వారి సమక్షంలో కళా వేదికను తన తల్లి సుతాపల్లి నాగమణి చేతుల మీదుగా ప్రారం



మోడేకుర్రు పాఠశాలలో కళావేదిక ప్రారంభిస్తున్న లింగేశ్వరరావు దంపతులు

భోత్సవం జరిపించారు. అనంతరం లింగేశ్వరరావు–లక్ష్మి దంపతులు హోమం, వాస్తు పూజ, సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో సహా గ్రామస్తులకు అన్నసమారాధన జరిపారు. తమ గ్రామ పాఠశాలలో కళావేదిక నిర్మించినందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయ దంపతులు లింగేశ్వరరావు–లక్ష్మిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి, సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి, వీడీసీ కన్వీనర్ కుడుపూడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గొలకోటి జగన్మోహన్‌రావు, జిల్లా మండల ఆర్యవైశ్య సంఘాల సభ్యులు పి.కృష్ణారావు, త్రిఘాకోల్లపు బాబి, కొత్త బంగారం తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని భారీ వర్షం

అంబాజీపేట: వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అంబాజీపేట మండలంలో బుధవారం సాయంత్రం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. ఆకాశం అంతా నల్లటి కారుమబ్బులు కమ్ముకొని ఒక్కసారిగా గంటకు పైగా భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో రహదారులన్నీ కర్ఫ్యూను తలపించాయి. ఉదయం వరకు భానుడు నిప్పులు చెరిగే ఎండ కాయడం, ఉక్కబోతతో అల్లాడిపోయిన జనం ఒక్కసారిగా భారీ వర్షం కురిసి చల్లబడడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లే విద్యార్థులు చిరువ్యాపారులు, పాదచారులు, వాహనదారులు వర్షానికి ఇబ్బందులు పడ్డారు.

రోడ్లను ముంచెత్తిన భారీ వర్షం

మామిడికుదురు: బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా బుధవారం మామిడికుదురు మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి పలు రోడ్లు ముంపునకు గురయ్యాయి. మామిడికుదురు, నగరం గ్రామాల్లోని 216వ నంబర్ జాతీయ రహదారిపై భారీగా ముంపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మామిడికుదురు, నగరం, అప్పనపల్లి, పెదపట్నం లంక, బి.దొడ్డవరం, పాశర్లపూడి, పాశర్లపూడిలంక, లూటుకుర్రు, ఆదుర్రు, ఈదరాడ, మగటపల్లి, మొగలికుదురు, గెద్దాడ తదితర గ్రామాల్లోని ప్రధాన రహదారులను వర్షం నీరు ముంచెత్తింది. భారీ వర్షానికి ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ వర్షాకాలం సీజన్‌లో ఇదే భారీ వర్షం. మరో మూడురోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజల్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.



అంబాజీపేటలో కురుస్తున్న భారీ వర్షం

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: అల్పపీడనం ప్రభావంతో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7.15 గంటల వరకూ కురిసిన కుంభవృష్టితో మండలం తడిసి ముద్దయింది. లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయ్యాయి. పలు కాలనీల్లో ఇళ్లలోకి వర్షం నీరు ప్రవేశించడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షంతో పాఠశాలలు, కళాశాలల నుంచి ఇళ్లకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు తడిసి ముద్దయ్యారు.

అంటురోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సఖినేటిపల్లి: ప్రజలు అంటురోగాల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రతలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోనసీమ జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో రోగుల సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు నివాస గృహాల వద్ద వెంకటేశ్వరరావు ప్రజలకు పలు ఆరోగ్య సలహాలు చేశారు. వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఇళ్ల చుట్టూ పరిసరాలపై శుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం పొడి దినం పాటించడం వల్ల దోమలను నిర్మూలించవచ్చన్నారు. సీహెచ్‌వో ఎస్.సత్యనారాయణమూర్తి, రాజోలు సబ్‌యూనిట్ అధికారి ఎ.ఆదినారాయణ, సిబ్బంది పీఎల్ఎన్ స్వామి, ఆర్.షాలిని, ఎ.కరుణ కుమార్ పాల్గొన్నారు.

రాజోలు ఎంపీపీగా శ్రీదుర్గ

రాజోలు: మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ)గా పొన్నమండ ఎంపీటీసీ సభ్యురాలు కడలి శ్రీదుర్గ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఎంపీపీ కేతా శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపీపీ స్థానానికి ఖాళీ ఏర్పడింది. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు మండల పరిషత్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మొత్తం 20 మంది ఎంపీటీసీలకు గాను టీడీపీ 8 మంది, జనసేన ఐదుగురు, వైఎస్సార్ సీపీ ఐదుగురు, ఇండిపెండెంట్ ఎంపీటీసీలు ఇద్దరు ఉన్నారు. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. టీడీపీ, జనసేన ఎంపీటీసీలు హాజరు కావడంతో సమావేశం నిర్వహించేందుకు కోరం సరిపడడంతో ప్రత్యేక సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిశాంతి నిర్వహించారు. ఎంపీపీ స్థానం బీసీ రిజర్వు కావడంతో పొన్నమండ ఎంపీటీసీ సభ్యురాలు కడలి శ్రీదుర్గ ఒక్కరే నామినేషన్ దాఖలు



ఎంపీపీగా ఎన్నికైన కడలి శ్రీదుర్గను అభినందిస్తున్న ఎమ్మెల్యే దేవ, ఎమ్మెల్సీ రాజశేఖరం

చేశారు. ఇన్‌చార్జి ఎంపీపీ పదవి ఆశించిన వైస్ ఎంపీపీలు పొలమూరి శ్యాంబాబు, ఇంటిపల్లి ఆనందరాజులు ఆమె నామినేషన్‌ను ప్రతిపాదించారు. సమావేశంలో సభ్యులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో శ్రీదుర్గ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీపీగా శ్రీదుర్గ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి, డీఎల్‌పీఓ బొజ్జిరాజు ప్రకటించి ఆమెతో ప్రమాణం చేయించారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ రాజశేఖరం, డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ తదితరులు ఎంపీపీగా ఎన్నికైన శ్రీదుర్గను అభినందించారు.

చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

మలికిపురం: జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరేందుకు విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మలికిపురం ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఆనంద మహని సూచించారు. బుధవారం కళాశాలలో జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ యువతరం వీలైతే దేశానికి సేవ చేయాలి కానీ దేశానికి భారం కాకూడదన్నారు. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టడంలో యువతదే కీలక పాత్ర అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ నెల నుంచి అయినా మంచి వైపు అడుగులు వేద్దాం అంటూ వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సీహెచ్ సత్యనారాయణ, నక్కా రమేష్ బాబు, టీవీ ఆంజనేయులు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలసిన మాజీ ఎమ్మెల్యే



వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

పార్టీ పూర్వ వైభవానికి కృషి



అయినవిల్లిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

అయినవిల్లి: వైఎస్సార్ సీపీ పూర్వవైభవం కోసం తన వంతు కృషి చేస్తానని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కలుపుకుని పనిచేస్తానని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. అయినవిల్లి హెచ్‌పీ గ్యాస్ కంపెనీ ఎదురుగా బుధవారం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి గన్నవరపు ప్రారంభించారు. ఆయన శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయిందన్నారు. కక్ష సాధింపు చర్యల కోసం అధికార పార్టీ ఎక్కువ సమయం కేటాయిస్తుందన్నారు. ప్రతి పక్షంలో ఉన్న పార్టీని, నాయకులను అణగదొక్కడం తప్ప కూటమి ప్రభుత్వానికి మరో అజెండా లేదన్నట్లు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిండగుదిటి రాంబాబు, పినిపే బుజ్జి, చేట్ల రామారావు, వేటుకూరి చందురాజు, కర్రి సుబ్రహ్మణ్యం, యడ్ల కిరణ్‌బాబు, మద్దుల వరలక్ష్మి, మిండగుదిటి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



అంబాజీపేటలో దివ్యాంగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అంబాజీపేట: ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని అవసరమైన పరికరాలను పొందాలని కోనసీమ జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లోని దివ్యాంగులకు మెడికల్ క్యాంపును బుధవారం నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. అంబాజీపేట 20, పి.గన్నవరం 20, అయినవిల్లి 23 మంది హాజరయ్యారన్నారు. వీరికి అవసరమైన ఉపకరణాలను త్వరితగతిన అందజేస్తామన్నారు. అనంతరం దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కడలి సాయిరామ్, ఐఈఆర్టీ ఎస్కే బేగం, ఎం.ఆశ, సీఆర్పీలు నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

రహదారి అభివృద్ధికి చర్యలు

అంబాజీపేట: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో అధ్వానంగా ఉన్న రహదారిని బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ ఎదురుగా కొర్లపాటివారిపాలెంలో వెళ్లే ప్రధాన రహదారిని నాబార్డు నిధులు రూ.1.10 కోట్లు మంజూరయ్యాయన్నారు. రహదారి అభివృద్ధి పనులకు త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. కార్యక్రమంలో కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, నయినాల ప్రభాకర్, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



రావులపాలెంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రావులపాలెం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం హర్ ఘర్ తిరంగాను పురస్కరించుకొని జాతీయ జెండాలను చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించారు. వివిధ నినాదాలతో భారత మాతాకీ జై, స్వాతంత్ర భారతదేశం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. స్థానిక హైవే సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, కె.రజని, సుమలత, హరిబాబు పాల్గొన్నారు.